## సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ సభకు ఆహ్వానం.



అనంతపురం, సెప్టెంబర్ 8 (అనంత ప్రభ)
అనంతపురం ఈరోజు ఒక్కటావా డివిజన్ ఎర్రనెలకొట్టాల నందు కూటమి ప్రభుత్వం తలపెట్టిన భారీ బహిరంగ సభ ఈనెల పదవ వ తారీఖు అనంతపురం నగరంలో జరగబోయే సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ బహిరంగ సభనుఘనంగా విజయవంతం చేయయాలని ప్రతి ఒక్క అభిమాని ప్రతి కార్యకర్తలు ఒక్కటావా వ డివిజన్ మహాత్మా గాంధీ కాలనీ,ప్రజలు ఎర్రనేలకొట్టాలా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడుబిల్డర్ రాము గారి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి పిలుపునిచ్చే కార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన మాజీ మునిసిపల్ మేయర్శ్రీమతి. మదమంచి స్వరూప గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గౌస్ మొహిద్దిన్, మాజీ కార్పొరేటర్ సరళ, మాజీ కార్పొరేటర్ బల్ల పల్లవి, మాజీ కార్పొరేటర్ చంద్రమౌళి, తెలుగు మహిళ నాయకురాలు లక్ష్మి నాయుడమ్మ, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు గుడిపూడి శ్రీనివాసులు, చంద్రమౌళి, జనార్దన్ రెడ్డి, గుడిపూడి శీన, షబ్బీర్, నగేష్, చిన్ని, బడియ, నాగరాజు, వెంకటేష్, జనసేన మిత్రులు వరుణ్, తిమ్మప్ప, శేఖర్ మరియు స్థానిక మహిళా నాయకులు కూటమప్రభుత్వాన్ని ఆశీర్వదించి సభకు భారీగా తరలి రావాలని స్థానిక ప్రజలను పత్రిక ముకంగా తెలిపారు.
కూటమి ప్రభుత్వం యమ్.జి.కాలనీ ప్రజలుభారీ సభను విజయవంతం చేయాలి.బిల్డర్ రాము తెలుగుదేశం మిత్ర బృదాం

## టీబీ రోగులకు నిత్యవసర సరుకులు పంపిణీ



శింగనమల, సెప్టెంబర్ 8 (అనంత ప్రభ)
శింగనమల మండల కేంద్రం ప్రభుత్వాసుపత్రి నందు టీబీ రోగులకు పౌష్టిక ఆహార సరుకులు పంపిణీ చేసిన కర్పూరం ఫ్యాక్టరీ వైస్ చైర్మన్ హరిప్
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబి సూపర్వైజర్ ఉమామహేశ్వరి మరియు వెంకటపతి కౌన్సిలర్ వైద్య సిబ్బంది టిబి పట్ల జాగ్రత్తలు గురించి వివరించారు టిబి పట్ల ముందు జాగ్రత్తలు అనగారమని కేవలం పరీక్షల ద్వారానే నిర్ధారణ జరుగుతుందని అలా జరిగిన వెంటనే ఉచితంగా మందులు ప్రభుత్వ ఆసుపత్రిలో పొందగలరని తెలిపారు అలాగే ఈసురు పాయాన్ని ఉంది టీబీ లేని సమాజాన్ని నిర్మించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది కర్పూరం ఫ్యాక్టరీ సిబ్బంది టీబీ రోగులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదానం నిర్వహించిన బి ఎస్ ఎఫ్ జవాన్ కుటుంబం.



ఉరవకొండ, సెప్టెంబర్ 8 (అనంతప్రభ).
ఉరవకొండ పట్టణంలోని స్థానిక అనాథ వృద్ధాశ్రమంలో ఎంపీఆర్ డ్యామ్ కు చెందిన బి ఎస్ ఎఫ్ వీర జవాన్ నారాయణ స్వామి కుటుంబం సోమవారం అన్నదానం నిర్వహించారు. 2013లో వెస్ట్ బెంగాల్ లో విధుల్లో ఉన్న సమయంలో రైఫిల్ మిస్ ఫైర్ కావడంతో మృతి చెందాడు. 2వ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించి వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అంతకుముందు మొదటిగా అనాథ ఆశ్రమంలో జవాన్ నారాయణస్వామి చిత్రపటానికి నివాళు లర్పించారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని పోస్టర్లు పంపిణీ.



ఉరవకొండ, సెప్టెంబర్ 8 (అనంతప్రభ).
ఈనెల 10వ తేదీన అనంతపురం పర్యటనకు వస్తున్నముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ, సీనియర్ టిడిపి నాయకురాలు సుంకరత్నమ్మ సోమవారం అమిద్యాల గ్రామంలో పోస్టర్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు, నాయకులు తరలి రావాలన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, టిడిపి సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకుఇంటింటికి వెళ్లి పోస్టర్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పదవ తేదీ తమ గ్రామానికి ఆర్టీసీ బస్సులు వస్తాయని అందరూ బయలుదేరి రావాలన్నారు. కరపత్రాలు విడుదల కార్యక్రమంలో టిడిపి నాయకులు వేలూరు శ్రీనివాసులు, గంధం ప్రకాష్, జంగం కట్టేసి, సూర్యనారాయణ,దేవమ్మ, నారాయణస్వామి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సుగాలి ప్రీతికి న్యాయం చేయకపోతే సీఎం ప్రోగ్రాం అడ్డుకుంటాం...!



అనంతపురం, సెప్టెంబర్ 8 (అనంత ప్రభ)
జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా కమిటీ దళిత, ఆదివాసీ సంఘాల నాయకులు
ఈ సందర్భంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి రామప్ప నాయక్ ప్రీతి హత్య కేసు విచారణలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తోందని జైభీమ్ రావ్ భారత్ పార్టీ నాయకులు దళిత, ఆదివాసీ సంఘాల నాయకులు మండిపడ్డారు. ఆమెను దారుణంగా హత్య చేసి ఎనిమిదేళ్లు గడిచినా నింది తులను పట్టుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు.
జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'జస్టిస్ ఫర్ సుగాలి ప్రీతి' రౌండ్ టేబుల్ సమావేశం లో పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ స్టేట్ సెక్రెటరీ గట్టు రామంజి మాట్లాడుతూ.. నిందితులను తప్పించడానికే అభియోగ పత్రంలో అత్యాచారం, హత్య సెక్షన్లను తొలగించారని ఆరోపించారు. నిందితులకు శిక్ష పడితేనే అసలైన న్యాయం జరుగుతుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ దారుణం జరిగిందన్నారు. ఇప్పు డు కూడా కూటమి ప్రభుత్వం అధికారంలోనే ఉందని, రాజకీయ ఒత్తి డితోనే ఈ కేసును నీరుగారుస్తున్నారని విమర్శించారు-సమావేశంలో పాల్గొన్న దళిత, ఆదివాసీ నాయకులు లిబరేషన్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమన. పిడి ఎస్ య రవీంద్ర. బికేయస్. ఆనంద్ బీసీ సమానమే కమిటీ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ తాడపత్రి ప్రసాద్ గుడిసెల శ్రీనివాస్.భారతీయ భీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు జై భీమ్ రామంజి. రాష్ట్ర అధ్యక్షులు పామిడి ఓబులేష్. గుండుగ నియోజవర్గం అధ్యక్షుడు జైభీమ్ సురేష్ బుడగ జంగాల అధ్యక్షులు నాగరాజ్. తదితరులు పాల్గొన్నారు

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : జె.ఎల్.మురళీధర్



అనంతపురం, సెప్టెంబర్ 8 (అనంత ప్రభ)
నగరంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మురళి గారి క్యాంప్ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు మరియు తెలుగు మహిళల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంతపురము నగరంలో ఈనెల 10వ తేదీన జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని. మన ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో ఏదైతే చెప్పాడో అవన్నీ ప్రజలందరికీ అందించడం జరిగిందని, ఈ కూటమి ప్రభుత్వం ఎంతోమంది మహిళలకు చేయూతనిచ్చిందని ఇది పేదలకు మంచి చేసే ప్రభుత్వమని ఆయన తెలిపారు. 15నెలల్లోనే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తున్న ప్రభుత్వం ఇది. నిరుద్యోగ యువతకు మెగా డిఎస్సీ ద్వారా 16 వేల పైచిలుకు ఉద్యోగాలను భర్తీ చేయడం ఒక నారా చంద్రబాబు నాయకత్వం తెలుగుదేశం పార్టీలోనే ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని, గత ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ఉద్యోగం ఇచ్చిన పాపాన పోలేదని అనంతపురం జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఐఎంఎం భాష, జాకీర్, బీసీ నాయకులు తలారి నాగేంద్ర మధుసూదన్ గౌడ్ బోయ గంగాద్రి, శేఖర్, క్లస్టర్ ఇంచార్జ్ ఎం సునీల్, ఆరో డివిజన్ ఇంచార్జ్ సుంకర రమేష్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ అనిల్ నాయుడు,మూడవ డివిజన్ ఇంచార్జ్ బండి వాణి ఏడవ డివిజన్ ఇన్చార్జ్ హేమంత్ స్టోర్ డీలర్లు ఖాజా,అరుణ, ఉషారాణి, తెలుగు మహిళలు ప్రమీలమ్మ ,సులోచనమ్మ ,నూర్జహాన్ ,శకుంతల, గంగాదేవి ,భారతీదేవి ,చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం తలపెట్టిన సూపర్ సిక్స్ -సూపర్ హిట్ పథకాలువిజయవంతం చేయాలి.-అర్బన్ బ్యాంకు చైర్మన్ జె.యల్.మురళి

## జైలు సిబ్బందికి ఖైదీలకు సమాచార హక్కు చట్టం గురించి తెలియజేసిన జిల్లా అధ్యక్షుడు హన్నూరప్ప, ఉపాధ్యక్షుడు కోటేగంటి నబి రసూల్





తాడిపత్రి, సెప్టెంబర్ 8 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా జైలు అధికారి ఇ, అనిల్ బాబు విజ్ఞప్తి మేరకు 8- 9- 2025వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు రెడ్డిపల్లి వద్ద గల జిల్లా జైలు సిబ్బం దికి మరియు జైలు లోని ముద్దాయిలకు కలిసి సమాచార హక్కు చట్టంపై జిల్లా జైలు సిబ్బంది ఇన్స్పెక్టర్ ఎం, నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు హొన్నరప్ప , ఉపాధ్యక్షులు కోటేగంటి నబీ రసూల్, బి అనంత కుమారి , అవగాహన కల్పించడం జరిగింది
అనంతరం హాజరైన సిబ్బందికి మరియు ముద్దాయిలకు సమాచార హక్కు చట్టం కరపత్రములను మరియు పుస్తకములను ఉచితంగా అందజేయడం జరిగింది చివరిగా నాగరాజ్ వందన సమర్పణతో సమావేశం ముగించడం జరిగింది

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను సూపర్ సక్సెస్ చేద్దాం జే నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్



ఉరవకొండ, సెప్టెంబర్ 8 (అనంతప్రభ).
ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం నందు మండల అధ్యక్షులు కమిటీ సభ్యులు నాయకులు, కార్యకర్తలతో సమన్వయ సమావేశం నిర్వహించిన నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్ పిలుపునిచ్చారు .
డిప్యూటీ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి అనంతపురం రానున్న అధినేత పవన్ కళ్యాణ నియోజకవర్గం తరఫున ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు.
అనంతపురం వేదికగా ఈ సభను ముఖ్యమంత్రి లిచంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ నిర్వహించడం మా అదృష్టం అని ఇది జనసైనికులకు పండుగ వాతావరణం ప్రాంగణమంతా జనసేన కూటమి జెండాలు రెపరెపలాడాలనీ సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ చారిత్రక విజయవంతం చేయాలని తెలియచేశారు..
నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులు నాయకులు పెద్ద ఎత్తున సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు.
ఈ సమావేశలో ఉరవకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గౌతమ్ కుమార్ గారు అయనతోపాటు, ఉరవకొండ కన్వీనర్ చంద్రశేఖర్, వజ్రకరూరు కన్వీనర్ కేశవ, విడపానకల్లు కన్వీనర్ గోపాల్, బెలుగుప్ప కన్వీనర్ సుధీర్, నాయకులు దేవేంద్ర, ఉపాధ్యక్షులు రాజేష్, మధు,అబ్దుల్లా, నాయకులు మల్లేష్ గౌడ్, కృష్ణ, , నీళ్ళకంఠ, శివ, రవి నాయక్, ధనంజయ్, సాయి,రఘు, అనిల్, మణి, రమణ, అభి, లక్ష్మణ్, , శేఖర్, రమేష్, , సోము తదితరులు పాల్గొన్నారు

## డిపో ఎదుట కార్మిక పరిషత్ నల్ల బ్యాడ్జీలతో నిరసన.



ఉరవకొండ, సెప్టెంబర్ 8 (అనంతప్రభ).
ఉరవకొండ డిపో నందు 2023 సంవత్సరంలో డిజిటల్ చార్టు వేయటం జరిగిందని ఇప్పటికి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తుంది డిజిటల్ చార్టువేయడంలో ఎస్ టి ఐ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనికి నిరసనగా సోమవారం కార్మిక పరిషత్ అసోసియేషన్.నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు వెంకటేశులు, రామాంజనేయులు మాట్లాడుతూ హెడ్ ఆఫీసు వారి ఆదేశాల ప్రకారం ప్రతి సంవత్సరం నూతన డిజిటల్ చార్టు వేయాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఉరవకొండ డిపో నందు మాత్రం నూతన డిజిటల్ చార్టు వేయడంలో అధికారులు ఆలస్యం చేస్తుండటంతో గత 6 నెలలు గా డిపో మేనేజర్ ని డిజిటల్ చార్టు వేయాలని కోరుతూనే ఉన్నామన్నారు..ఇదే విషయం మీద డిపో మేనేజర్ కి మూడు సార్లు నూతన డిజిటల్ చార్టు వేయాలని వినతి పత్రం కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయినప్పటికీ డిపో మేనేజర్ గారి నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం డిపో మేనేజర్ కేవలం కొందరు ఉద్యోగులకి మేలు చేయడానికే నూతన డిజిటల్ చార్టు వేయుటకు ఆసక్తి చూపడం లేదని డిపో ఉద్యోగులందరి బహిరంగ చర్చించడం జరిగిందన్నారు
డిపో నందు ఎస్ టి ఐ,రమణమ్మ వేధింపులకుఅంతే లేకుండా పోయింది. నోటికి వచ్చినట్టు బూతులు మాట్లాడుతుంది.ఉద్యోగులను ఇష్టానుసారం తిట్టడం, లీవులు అడిగినా లేదా ఏ విషయం గురించైనా ప్రశ్నించినా అరవటం, అసలు ఏమి మాట్లాడుతుందో తెలియక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుందన్నారు

## యమ్.యల్.ఏ.దగ్గుపాటి పేరుతోచెప్పి బుకబ్జా.జై భీమ్ భారత్ పార్టీ నాయకులు.కొడవండ్ల నాగేష్.



అనంతపురం, సెప్టెంబర్ 8 (అనంత ప్రభ)
అనంతపురం నారాయణపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో గత కొన్ని సంవత్సరాలు నివాసం ఉంటున్న వారిపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేరు చెప్పుకొని దౌర్జన్యాలకు పాల్పడుతున్నారంటూమరియు అక్కడ బుడుగు జంగాల కుటుంబం పేదరికనికి నోచుకున్న వారి పైన కొంతమంది వారి నివాసలపైన భూ కబ్జా లేపేరుతో దౌర్జన్యంచేసిన వారిపైన వెంటనే చర్యలు తీసుకొని బాధ్యత కుటుంబాలకు యమ్.యల్.ఏ.దగ్గుపాటి అనుచరుపైన తీసుకోవాలి కొడవండ్ల నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతు కూలీ సంఘం మండల కమిటీ ఎంపిక




శింగనమల, సెప్టెంబర్ 8 (అనంత ప్రభ)
శింగనమలమండల కేంద్రంలోని రామాలయంలో సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అనుబంధ సంఘం అయిన రైతు కూలీ సంఘం నూతన మండల కమిటీని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. రైతు కూలీ సంఘం గౌరవ అధ్యక్షులుగా చిన్నమట్ల గొంది శంకర, కార్యదర్శిగా శర్మాస్ వలి, సహాయ కార్యదర్శిగా సూర్యనారాయణ, మండల కమిటీ సభ్యులుగా ఆదిశేషయ్య, లక్ష్మీ రంగయ్య, శ్రీరాములు, పెద్దమనయ్య, రాజారాం, శ్రీనివాసులు, స్వరనాగప్ప, రవిశంకర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై ఉంచిన నమ్మకాన్ని ఉమా చేయకుండా నిరంతరం రైతు కూలీ సమస్యల పైన ఉద్యమాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర నాగప్ప, దైవత్వం, దుబ్బన్న, నాగరాజు, నారప్ప, గంగాధర్, రవి, శేషయ్య, రామ్మోహన్, ఆదినారాయణ దాసరి ఆదినారాయణ, బోయ హరి, సూరి, లక్ష్మీ రంగయ్య, శ్రీరాములు, ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కసాపురం ఆలయం మూసివేత



గుంతకల్లు, సెప్టెంబర్ 8 (అనంతప్రభ).
కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానాన్ని ఆదివారం మూసివేశారు. రాత్రి 9.50 నుంచి 12.24 గంటల వరకూ సంపూర్ణ చంద్రగ్రహణం నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం ఒంటి గంటకే ఆలయంలో మధ్యాహ్నిక, సాయంకాల ఆరాధనలు, హారతులు నిర్వహించిన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. గ్రహణం అనంతరం సోమవారం వేకువజామున ఆలయ శుద్ధి, సంప్రోక్షణతో మూలవిరాట్‌కు నిత్యాభిషేకం నిర్వహించి ఉదయం 6 గంటల నుంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.

## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి



రాప్తాడు, సెప్టెంబర్ 8 (అనంతప్రభ).
యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. ఆదివారం ఆయన రాప్తాడు మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ అయ్యవారిపల్లి రోడ్‌లో ఉన్న మార్క్‌ఫెడ్ గోడౌన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంత వరకు ఎంత యూరియా వచ్చింది.. రైతు సేవా కేంద్రాలు, పీఏసీఎస్‌లు, డీసీఎంఎస్‌లకు ఎంత పంపించారు తదితర వివరాలను గోడౌన్ సిబ్బందితో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎంఏఐడీ యాప్ ద్వారా యూరియా సరఫరా సజావుగా చేపట్టాలన్నారు. యూరియా కొనుగోలులో సమస్యలు ఉన్నట్లయితే కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. గోడౌన్‌కు ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు రెండు వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని, మరో 500 మెట్రిక్ టన్నులు వస్తోందన్నారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డీఎం పెన్నేశ్వరి, గోడౌన్ మేనేజర్ రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.